MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments

Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 31-07-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# పటాన్‌చెరులో ఈఎస్ఐ సేవల మెరుగుదలకు సిఐటియు డిమాండ్

- రామచంద్రాపురం ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ మందుల పంపిణీ పునరుద్ధరణకు హామీ
- పటాన్‌చెరు డిస్పెన్సరీని స్థానికంగా తరలించాలని వినతి
- సూపర్ స్పెషాలిటీ మందుల పంపిణీకి త్వరలో ఆదేశాలు
- పటాన్‌చెరుకు ఈఎస్ఐ డిస్పెన్సరీ తరలించాలని డిమాండ్
- కార్మికులకు అందుబాటులో వైద్య సేవలు కల్పించాలి
- నాచారం ప్రయాణంతో కార్మికులకు ఇబ్బందులు
- సిఐటియు వినతికి జాయింట్ డైరెక్టర్ సానుకూల స్పందన

4లో



2లో

# నేడు లష్కర్ బోనాలు..

## రేపు రంగం.. అంబారీపై అమ్మవారి ఊరేగింపు




**నల్లగొండ, (క్రైమ్ మిర్రర్):** విద్యార్థుల కడుపు నింపేందుకు మధ్యాహ్న భోజన ఏజె న్సీ నిర్వాహకులు ఇబ్బంది పడుతున్నారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు.. ప్రభుత్వం చెల్లించే బిల్లులు ఏమాత్రం పొంతన లేకపోవడంతో వంట చేయడం ఆర్థిక భారంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థులకు వడ్డించే కోడిగుడ్డు బయట మార్కెట్‌లో రూ.8 నుంచి రూ.9 ఉండగా, ప్రభు త్వం రూ.6 మాత్రమే చెల్లిస్తుండడం ఎంత వరకు సమంజసమని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిగతా 2లో

### ఒక్క కోడి గుడ్డుపై రూ.2 భారం

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మధ్యాహ్న భోజనంకోసం ప్రభుత్వం అందిస్తున్న మెస్‌చార్జీ, వంట ఖర్చులు మార్కెట్ ధరల ప్రకారం ఏమాత్రం సరిపోని పరిస్థితులు ఉన్నాయి. విద్యార్థులకు వారంలో మూడు రోజులు అందించే ఒక్క కోడిగుడ్డుపైనే రూ.2 అదనపు భారం ఏజెన్సీలపై పడుతోంది. వంటగ్యాస్, కూరగాయలు ధరల పెరుగుదలతో ఏజెన్సీల నిర్వహణ మోయలేని భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీలకు ప్రభుత్వం నిర్ణయించిన చార్జీల్లో పౌరసరఫరాల శాఖ సరఫరా చేసే సన్నబియ్యం మినహా మధ్యాహ్న భోజన మెనూ ప్రకారం సిద్ధం చేయడానికి అవసరమైన నిత్యావసర సరుకులు ఏజెన్సీలే సమకూర్చాల్సి ఉంటుంది.

# ఏజెన్సీలకు 'మధ్యాహ్న' భారం

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద, మధ్యతరగతి విద్యార్థులకు పౌష్టికాహారం అందించడానికి అమలు చేస్తున్న మధ్యాహ్నభోజన పథకం వంట ఏజెన్సీలకు భారంగా మారుతోంది. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి రోజురోజుకూ పెరుగుతోన్న కూరగాయలు, నిత్యావసర సరుకులతోపాటు కోడిగుడ్ల ధరలు అడ్డంకిగా మారుతున్నాయి. పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పదార్థాలను వండి సకాలంలో వడ్డించే ఏజెన్సీలకు ప్రభుత్వం చెల్లిస్తున్న వంట ఖర్చులు ప్రస్తుత మార్కెట్ ధరలకు ఏమాత్రం సరిపోవడంలేదు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావంతో పెట్రోల్, డీజిల్ ధరలతోపాటు రవాణా చార్జీలు పెరిగాయి. దీంతో నిత్యావసర సరుకుల ధరలు సైతం ఆకాశాన్నంటుతున్నాయి. వర్షాభావ పరిస్థితుల కారణంగా కూరగాయల దిగుబడి తగ్గి మార్కెట్‌లో ఒక్కసారిగా ధరలు పెరిగిపోతున్నాయి. ఇటీవల కాలంలో కోడిగుడ్ల ధరలు సైతం గణనీయంగా పెరిగిపోయాయి. దీంతో ప్రభుత్వం నిర్దేశించిన మధ్యాహ్న భోజన మెనూను అమలు చేయడం కష్టసాధ్యంగా మారిపోతోందని నిర్వాహకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 663 ప్రభుత్వ పాఠశాలలను విద్యాశాఖ నిర్వహిస్తోంది. ఈ పాఠశాలల్లో 39,132 మంది విద్యార్థులు ఉన్నారు. వీరికి పీఎం పోషణ్ మధ్యాహ్న భోజన పథకం కింద అమలుకు రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం, కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులను భరిస్తోంది. మధ్యాహ్న భోజనం అందించడానికి 1,233 కుక్స్ కం హెల్పర్స్ ఏజెన్సీలుగా పనిచేస్తున్నారు. ప్రతీరోజు మెనూ ప్రకారం వంటలు చేసి వడ్డిస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వం ప్రస్తుతం రోజువారి చార్జీల కింద ఏజెన్సీలకు 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు చదివే ప్రా?థమిక పాఠశాలల విద్యార్థులకు రూ.6.78పైసలు, ప్రా?థమికోన్నత (6 నుంచి 8వ తరగతి) విద్యార్థులకు రూ.10.17, ఉన్నత పాఠశాలల్లో 9,10 తరగతుల విద్యార్థులకు రూ.13.17 చెల్లిస్తున్నారు. కోడిగుడ్డుకు అదనంగా రూ.6 చెల్లిస్తారు. ప్రస్తుత మెనూ ప్రకారం వారంలో మూడు రోజులు ఒక్కో విద్యార్థికి ఒక్కో కోడిగుడ్డును అందించాల్సి ఉంటుంది. అదేవిధంగా పారితోషికంగా నెలకు రూ.3వేలు చెల్లించనున్నారు. మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు పౌష్టికాహారం అందించే లక్ష్యంతో సోమవారం నుంచి శనివారం వరకు మెనూ నిర్ణయించింది. ఈ మెనూ ప్రకారం కూరగాయలు, సాంబారు, పప్పు దినుసులు, ఆకు కూరలతోపాటు చిక్కి వంటి పోషకాహార పదార్థాలను అందించాల్సి ఉంటుంది. అయితే పెరిగిన నిత్యావసర సరకుల ధరలతో నాణ్యమైన భోజనం అందించడం కష్టసాధ్యమవుతుందని ఏజెన్సీ నిర్వాహకులు చెబుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితుల ప్రభావం కూరగాయల దిగుబడిపై పడింది. దీంతో ఇతర ప్రాంతాల నుంచి తెప్పిస్తున్న టమాట, బీరకాయ, బెండకాయ, బీన్స్, క్యారెట్, ఆకుకూరల ధరలు సైతం గణనీయంగా పెరిగాయి. పప్పులు, వంట నూనె, పసుపు, కారం ఇతర మసాల దినుసుల ధరలు సైతం విపరీతంగా పెరిగాయి. వంటగ్యాస్ ధరలు పెరగడంతో ప్రభుత్వం నిర్ణయించిన వంటచార్జీలతో నాణ్యమైన సరుకులు అందించలేకపోతున్నామని అంటున్నారు. నాణ్యతలో రాజీపడినప్పటికీ ప్రతీనెల అప్పులు చేసి, విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని చెబుతున్నారు.

# మూడు నెలల బియ్యం పంపిణీ ప్రారంభం.. మొదటి రోజు కార్డుదారులకు తప్పని తిప్పలు

అబిడ్స్, ఆగస్టు 1 : మూడు నెలల రేషన్ బియ్యం పంపిణీ మళ్లీ ప్రారంభమైంది. శనివారం మొదటి రోజు రేషన్ దుకాణాల వద్ద కార్డుదారులు క్యూ కట్టి బియ్యాన్ని పొందాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఎల్‌నిలో ప్రభావంతో కేంద్ర ప్రభుత్వం ఆగస్టు మాసంలో ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ మాసాల రేషన్ బియ్యాన్ని కార్డుదారులకు ఒకేసారి అందించాలని ఆదేశాలు జారీ చేయడంతో తెలంగాణ రాష్ట్రంలో శనివారం నాటి నుంచి పంపిణీని ప్రారంభించారు. హైదరాబాద్ జిల్లాలోని 843607 ఆహార భద్రత కార్డులు ఉండగా కార్డుదారులకు 59,602,822 మెట్రిక్ టన్నుల బియ్యం, 7,279,513 మెట్రిక్ టన్నుల గోధుమల నిల్వలను కేటాయించారు. రేషన్ బియ్యాన్ని కార్డులోని ప్రతి సభ్యునికి ఆరు కిలోల చొప్పున మూడు నెలలకు 18 కిలోల బియ్యాన్ని కుటుంబంలో ఎంతమంది సభ్యులు ఉంటే అంతమందికి సరఫరా చేయాలని నిర్ణయించారు.ద

కిలో ఏడు రూపాయల చొప్పున జిల్లాలోని 653 చౌకధరల దుకాణాల ద్వారా పంపిణీని శనివారం ప్రారంభించారు. ఆగస్టు 31వ తేదీ వరకు సరుకులను సరఫరా చేసేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. రేషన్ కార్డులలో ప్రతి కార్డుదారుని నుంచి మూడు సార్లు వేలి ముద్రలు తీసుకుని మూడు సార్లు తూకం చేయాల్సి వస్తుండడంతో దుకాణాల వద్ద క్యూ కట్టారు. మొదటి రోజు కావడంతో కార్డుదారులు దుకాణాలకు రాగా ఒక కార్డుదారునికి దాదాపు పది నిమిషాల సమయం పడుతుండడంతో ఇబ్బంది పడ్డారు. మొదటి రోజు ఉదయం దాదాపు నలభై మంది, సాయంత్రం నలభై మంది వరకు మాత్రమే బియ్యం అందించామని చౌకధరల దుకాణ దారులు ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ దుకాణాలలో మూడు నెలల బియ్యం పంపిణీని ప్రారంభించడంతో ఒక కార్డుదారునికి మూడు సార్లు తూకం చేయాల్సి రావడంతో



గంటల తరబడి రేషన్ దుకాణాల వద్ద వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం జూన్ మాసం, ఈ సంవత్సరం ఏప్రిల్ మాసంలో మూడు నెలల రేషన్ సరఫరా చేసిన విషయం విదితమే. రెండు సార్ల అనుభవాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు ఈ నెల బియ్యం పంపిణీలో ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని కార్డుదారులు కోరుతున్నారు. ఇదిలా ఉండగా రేషన్ డీలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఉన్నతాధికారులను కలిసి మూడు నెలల సరుకుల పంపిణీ వద్దని చెప్పినా ఫలితం లేకుండా పోయింది. బియ్యం పంపిణీని సాఫీగా చేసేందుకు వీలుగా వేయింగ్ మిషన్‌కు బ్లూ టూత్ కనెక్షన్, గోడౌన్‌లలో డీలర్లు వేలిముద్రలు వేస్తేనే సరుకులు గోడౌన్ నుంచి రిలీజ్ అయ్యేలా పెట్టిన నిబంధనలను కొంచెం సడలించాలని విజ్ఞప్తి చేసినా అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఆగస్టు మాసంలో మూడు నెలల బియ్యం సరఫరా ప్రారంభం కావడంతో ప్రతి నిత్యం ఎంఎల్‌ఎస్ పాయింట్లను సందర్శించి బియ్యం సరఫరా సక్రమంగా జరిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రేషన్ డీలర్ల అసోసియేషన్ ప్రతినిధులు కోరుతున్నారు.

# నేడు లష్కర్ బోనాలు..

బేగంపేట్, ఆగస్టు 1 : సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయినీ మహంకాళి బోనాల జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆగస్టు 2 ఆదివారం అమ్మవారికి బోనాలు, 3న రంగం, అంబారీపై అమ్మవారి ఊరేగింపు కార్యక్రమాలు ఉంటాయని ఈవో గుత్తా మనోహర్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వం తరపున ఉదయం 3.30 అమ్మవారికి బోనం సమర్పించిన అనంతరం 4 గంటల నుంచి భక్తులు దర్శించుకునేందుకు, బోనాలు సమర్పించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే సాధారణ భక్తులకు మూడు క్యూలైన్‌లు, అలాగే బోనాల సమర్పించే మహిళలకు వేరుగా 2 క్యూలైన్‌లు ఏర్పాటు చేశారు. అలాగే వీఐపీ లకు కూడా మరో క్యూలైన్‌లు ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక సెంటర్లను ఏర్పాటు చేశారు. బందోబస్త్‌లో సుమారు 15 వందల మంది పాల్గొంటున్నట్టు పోలీస్ అధికారులు తెలిపారు.

**భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వద్దు : ఎమ్మెల్యే తలసాని**

ఉజ్జయినీ మహంకాళి అమ్మవారి బోనాల జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు గురి కాకుండా మెరుగైన సేవలు అందించాలని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ దక్కన్ మానవ సేవా సమితి సభ్యులను కోరారు. శనివారం వారితో మారేడ్‌పల్లిలోని క్యాంపు కార్యలయంలో సమావేశమై సమితి సభ్యులను ఉద్దేశించి మాట్లాడారు. భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, అలాగే క్యూలైన్‌లలోనూ వచ్చే భక్తులకు దగ్గరుండి సేవలు అందించాలని సూచించారు. దక్కన్ మానవ సేవా సమితి స్థాపించి వందేళ్లు పూర్తి అయిన సందర్భంగా శతాబ్ది ఉత్సవాల పేరుతో తయారు చేయించిన షీల్డ్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

# జ్యువెల్లరీ షాపులో భారీ చోరీ.. 7 తులాల బంగారం, 4 కిలోల వెండి అపహరణ



కొండాపూర్, ఆగస్టు 1 : చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ బాలాజీ జ్యువెల్లరీ దుకాణంలో శు క్రవారం అర్ధరాత్రి భారీ దొంగతనం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... చందానగర్ బజాజ్ ఎలక్ట్రానిక్స్ పకనే ఉన్న శ్రీ బాలాజీ జ్యువెల్లరీ దుకాణం వెనుక భాగంలోని ఎగ్జాస్ట్ ఫ్యాన్‌ను తొలగించి.. గోడకు రంధ్రం చేసి లోపలికి ప్రవేశించిన దుండగులు, వెనుక గది నుంచి ముందు గదికి మధ్య ఉన్న తలుపునకు కన్నం చేసి షాప్‌లోని బంగారు, వెండి ఆభరణాలను ఎత్తుకెళ్లారు. ప్రాథమిక అంచనా ప్రకారం.. సుమారు 7 తులాల బంగారం, 4 కిలోల వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు గుర్తించారు. డీసీపీ చింతమనేని శ్రీనివాస్, ఏసీపీ సీహెచ్. శ్రీనివాస్ కుమార్, సీసీఎస్, ఎస్‌ఓటీ, చందానగర్ పోలీసు అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. సీసీటీవీ ఫుటేజీతో పాటు సాంకేతిక ఆధారాలను పరిశీలిస్తూ అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. నిందితులను త్వరితగతిన గుర్తించి అరెస్టు చేసేందుకు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపినట్లు పోలీసులు తెలిపారు.



# నిజమైన అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని వినతి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** నిజమైన అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని కోరుతూ జిల్లెల్ల గ్రామ వార్డు సభ్యులు కల్వకుర్తి ఎంపీడీవోకు, గ్రామ కార్యదర్శికి శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో వాస్తవంగా అర్హత కలిగిన నిరుపేద కుటుంబాలను గుర్తించి, వారికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. అర్హులను విస్మరించి అనర్హులకు ఇళ్లు కేటాయిస్తే పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి పారదర్శకంగా అర్హుల జాబితాను రూపొందించి నిజమైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించి, పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముత్యాల నరేష్, గుమ్మకొండ మహేందర్, నాప శ్రీశైలం, చిక్కొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఆరోపణలు నిరాధారమే..

## కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** బీఆర్ఎస్ నాయకుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ప్రభుత్వం, దర్యాప్తు సంస్థలు, భద్రతా ఏర్పాట్లపై చేసిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, ప్రజలను తప్పుదోవ పట్టించే రాజకీయ వ్యాఖ్యలేనని కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కాయితి విజయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతోందన్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై దర్యాప్తు సంస్థలు నిబంధనల ప్రకారమే విధులు నిర్వహిస్తాయని, దానిని రాజకీయ కక్షగా చిత్రీకరించడం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నమేనని అన్నారు. బీఆర్ఎస్ నేతల భద్రత ఉపసంహరణపై వస్తున్న విమర్శలు కూడా వాస్తవాలకు విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్రంలో వీఐపీలకు భద్రత కల్పించడం లేదా ఉపసంహరించడం అనేది సెక్యూరిటీ రివ్యూ కమిటీ (ఎస్ఆర్సీ) నివేదికలు, భద్రతా సంస్థల అంచనాలు, ప్రభుత్వ నిబంధనల ఆధారంగానే జరుగుతుందని, ఇందులో రాజకీయ జోక్యానికి ఎలాంటి అవకాశం ఉండదని స్పష్టం చేశారు. అధికారులను ట్రిబ్యునళ్ల పేరుతో బెదిరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని, చట్టబద్ధంగా విధులు నిర్వహిస్తున్న అధికారులను బెదిరించడం బాధ్యతాయుత రాజకీయాలకు నిదర్శనం కాదని అన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వెలుగుచూసిన అవినీతి ఆరోపణలకు సమాధానం చెప్పకుండా, ప్రస్తుతం నిరాధార విమర్శలతో రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించడం ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పారదర్శక పాలన, ప్రజా సంక్షేమం, చట్టపాలనకు కట్టుబడి పనిచేస్తోందని, అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవని కాయితి విజయ్ కుమార్ రెడ్డి తెలిపారు.

# వడ్డేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణంలో లోపాలు..

## చెల్లింపు నిలిపివేయాలని సర్పంచ్‌కు వినతి పత్రం ఇచ్చిన గ్రామస్తులు




**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 01:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం వడ్డేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణ పనుల్లో పలు లోపాలు ఉన్నాయని, అన్ని పనులు పూర్తయ్యే వరకు కాంట్రాక్టర్‌కు చెక్కు (చెల్లింపు) విడుదల చేయవద్దని గ్రామానికి చెందిన నాయునేని వెంకల్‌రావు సర్పంచ్‌కు శనివారం లిఖితపూర్వకంగా వినతిపత్రం అందజేశారు. వినతిపత్రంలో పేర్కొన్న వివరాల ప్రకారం గ్రామ పంచాయతీ కార్యాలయ నిర్మాణాన్ని చేపట్టిన కాంట్రాక్టర్ వెంకన్నగారి ఇంద్రాదేవి పనులను పూర్తిస్థాయిలో పూర్తి చేయలేదని ఆరోపించారు. ఇప్పటికీ సెప్టిక్ ట్యాంక్ నిర్మించకపోవడం, మెట్లకు రైలింగ్ ఏర్పాటు చేయకపోవడం, కిటికీల ద్వారా నీటి లీకేజీ ఉండటం, పైకప్పు స్లాబ్ నుంచి నీరు కారడం, నీటి నిల్వ ట్యాంక్ ఏర్పాటు చేయకపోవడం వంటి లోపాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ లోపాలను పూర్తిగా సరిచేసి, సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తయ్యాయని నిర్ధారించిన అనంతరమే కాంట్రాక్టర్‌కు చెల్లింపులు విడుదల చేయాలని ఆయన సర్పంచ్‌ను కోరారు. ప్రజాధనం సక్రమంగా వినియోగం కావడంతో పాటు గ్రామ ప్రజలకు నాణ్యమైన సౌకర్యాలు అందేలా అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని వెంకల్‌రావు విజ్ఞప్తి చేశారు.

# తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం: అంగన్వాడీ టీచర్ అలివేల

## ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అంగన్వాడి టీచర్ అలివేల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యత, పుట్టిన గంటలోపు శిశువుకు తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలు, తొలి ఆరు నెలలు కేవలం తల్లిపాలే ఇవ్వాల్సిన అవసరం, తల్లి మరియు శిశువు ఆరోగ్యానికి తల్లిపాలు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారాన్ని అందించడంతో పాటు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం తల్లులు తమ చిన్నారులకు తల్లిపాలను అందించి, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ప్రతి తల్లి తల్లిపాల ప్రాముఖ్యతను గుర్తించి పాటించాలని నిర్వాహకులు సూచించారు. కార్యక్రమంలో నసీరా సౌందర్య సాబేరా చిట్టెమ్మ శారద సువర్ణ జైనబ్ చంద్రశేఖర్ గర్భిణీలు, బాలింతలు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** చారకొండ మండలం జేపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నెమలిగుట్ట తండాకు చెందిన కొర్రావత్ నీరు అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. వార్డు సభ్యుడు డీజే గోపాల్ ద్వారా విషయం తెలుసుకున్న తెలంగాణ ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుడి కుటుంబానికి అండగా నిలుస్తూ అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.7 వేల ఆర్థిక సహాయాన్ని డీజే గోపాల్ ద్వారా కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులు ఈ క్లిష్ట సమయంలో ధైర్యంగా ఉండాలని, వారికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. అనంతరం మాజీ ఎంపీటీసీ నృపాల్, వార్డు సభ్యుడు డీజే గోపాల్, పవన్, జేపల్లి రవి కిష్టన్, మున్నా, మణిరామ్ తదితరులు మృతదేహానికి పూలమాలలు సమర్పించి నివాళులర్పించారు.

# చిన్నారి కీర్తిక జన్మదినం సందర్భంగా అనాథ పిల్లలకు అల్పాహార సేవా కార్యక్రమం



**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్ , ఆగస్టు 1:** కృష్ణగోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో నకిరేకల్‌కు చెందిన చిన్నారి కీర్తిక జన్మదినాన్ని పురస్కరించుకుని,శనివారం ఉదయం అనాథ పిల్లల పాఠశాలలో అల్పాహార సేవా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 250 నుంచి 300 మంది అనాథ మరియు నిరుపేద చిన్నారులకు ప్రేమతో అల్పాహారం వడ్డించారు. అనంతరం చిన్నారి కీర్తికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ కేక్ కట్ చేసి, ఆమె పుట్టినరోజును ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణగోపాల్ సేవా సమితి అధ్యక్షులు డా. కపిల్ కుమార్ అగర్వాల్‌తో పాటు సమితి సభ్యులు, అధికారులు పాల్గొని చిన్నారి కీర్తికకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరిని అభినందించారు. ప్రత్యేక విజ్ఞప్తి:లి మీ పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం, వర్ధంతి లేదా ఇతర శుభ సందర్భాలలో అనాథలు, నిరుపేదల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించాలనుకుంటే, దయచేసి లికృష్ణగోపాల్ సేవా సమితినిలి సంప్రదించండి అని డా. కపిల్ కుమార్ అగర్వాల్ కోరారు.

# పటాన్‌చెరులో ఈఎస్ఐ సేవల మెరుగుదలకు సిఐటియు డిమాండ్

**రామచంద్రాపురం ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ మందుల పంపిణీ పునరుద్ధరణకు హామీ**

**పటాన్‌చెరు డిస్పెన్సరీని స్థానికంగా తరలించాలని వినతి**

**సూపర్ స్పెషాలిటీ మందుల పంపిణీకి త్వరలో ఆదేశాలు**

**పటాన్‌చెరుకు ఈఎస్ఐ డిస్పెన్సరీ తరలించాలని డిమాండ్**

**కార్మికులకు అందుబాటులో వైద్య సేవలు కల్పించాలి**

**నాచారం ప్రయాణంతో కార్మికులకు ఇబ్బందులు**

**సిఐటియు వినతికి జాయింట్ డైరెక్టర్ సానుకూల స్పందన**



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 01:** రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిలో గతంలో మాదిరిగా సూపర్ స్పెషాలిటీ మందుల పంపిణీని తిరిగి ప్రారంభించేందుకు త్వరలో ఆదేశాలు జారీ చేస్తామని తెలంగాణ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ స్టేట్ మెడికల్ జాయింట్ డైరెక్టర్ కాంతిసాగర్ హామీ ఇచ్చారు. ఈ మేరకు సిఐటియు పటాన్‌చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం ఆయనకు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. గతంలో క్యాన్సర్, కిడ్నీ, గుండె సంబంధిత వ్యాధులు తదితర దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఈఎస్ఐ బీమాదారులకు రామచంద్రాపురం ఆసుపత్రిలోనే సూపర్ స్పెషాలిటీ మందులు అందించేవారని తెలిపారు. ప్రస్తుతం ఆ మందులు నాచారం ఈఎస్ఐ ఆసుపత్రిలో మాత్రమే అందుబాటులో ఉండటంతో సంగారెడ్డి, పటాన్‌చెరు, జహీరాబాద్, మెదక్ ప్రాంతాలకు చెందిన వేలాది మంది కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రతినెలా నాచారం వరకు ప్రయాణించాల్సి రావడం వల్ల సమయం, డబ్బుతో పాటు శారీరక శ్రమ కూడా పెరుగుతోందని, ముఖ్యంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు ఇది మరింత భారంగా మారిందన్నారు. సమస్యను సానుకూలంగా పరిశీలించిన జాయింట్ డైరెక్టర్ కాంతిసాగర్ పది రోజుల్లోగా రామచంద్రాపురం ఈఎస్ఐ ఆసుపత్రిలోనే సూపర్ స్పెషాలిటీ మందుల పంపిణీ పునరుద్ధరణకు అవసరమైన ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదే సందర్భంగా ప్రస్తుతం రామచంద్రాపురంలో కొనసాగుతున్న పటాన్‌చెరు ఈఎస్ఐ డిస్పెన్సరీని వెంటనే పటాన్‌చెరుకు తరలించాలని సిఐటియు ప్రతినిధి బృందం స్టేట్ జాయింట్ డైరెక్టర్ డా. గౌతమ్‌కు మరో వినతిపత్రం సమర్పించింది. పటాన్‌చెరు పారిశ్రామిక ప్రాంతంలో సుమారు 50 వేల మంది ఈఎస్ఐ బీమాదారులు ఉన్నప్పటికీ డిస్పెన్సరీ దూర ప్రాంతంలో ఉండటం వల్ల కార్మికులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాండురంగారెడ్డి తెలిపారు. పటాన్‌చెరులోనే ఈఎస్ఐ డిస్పెన్సరీ ఏర్పాటు చేసి, అవసరమైన వైద్యులు, సిబ్బంది, మందులు, అన్ని వైద్య సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమస్యపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఈఎస్ఐ బోర్డు సభ్యుడు బి. అర్జున్, శాండ్విక్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రదీప్, కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ నాయకుడు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఆగస్టు 8న మాదిగ బోనాలు

**ఆగస్టు 8న బోనాల ఉత్సవాలకు భారీ ఏర్పాట్లు**

**కరపత్రం విడుదల చేసిన కంది సర్పంచ్ చిన్న సాయి శ్రీరామ్**



**సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 01:** ఆషాఢ మాసం సందర్భంగా ఆగస్టు 8న నిర్వహించనున్న మాదిగ బోనాల ఉత్సవాలను విజయవంతం చేయాలని కంది గ్రామ సర్పంచ్ చిన్న సాయి శ్రీరామ్ పిలుపునిచ్చారు. శనివారం సంగారెడ్డి ఐబీలో మాదిగ బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాల కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాదిగ బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు బంగారు కృష్ణ, కసిని శ్రీకాంత్ గౌతమ్ మాట్లాడుతూ.. మాదిగ సమాజానికి చెందిన ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించాలని కోరారు. సంగారెడ్డి పట్టణంలోని ఐబీ నుంచి అస్తబల్ తోటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి, నల్ల పోచమ్మ తల్లి ఆలయం వరకు బోనాల ఊరేగింపు నిర్వహించనున్నట్లు తెలిపారు. మహిళల బోనాలు, డప్పు కళాకారుల ప్రదర్శనలు, డీజే, జోగినీలు, పోతురాజుల ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆగస్టు 8న జరిగే బోనాల కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, వైద్యులు, న్యాయవాదులు, అధికారులు, ఉద్యోగులు, జర్నలిస్టులు, మహిళలు, యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గంగేరి శ్రీనివాస్, పోలీస్ రాంచందర్, దామగాళ్ల మురహరి, దిలీప్, మల్లేపల్లి శ్రీకాంత్, గంగేరి అనిల్, డప్పు సాయిరామ్, కొత్తపల్లి బాబులు, సాయిరామ్, విజయ్, ఉదయ్, కొత్తపల్లి అనిల్, సాయికిరణ్, ఎల్. వేణుగోపాల్, పోతారాజ్ నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ ఏర్పాట్లను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్

**క్రైమ్ మిర్రర్ -- శంకర్‌పల్లి:** బోనాల పండుగ సందర్భంగా శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 7వ వార్డు రామంతాపురంలోని బంగారు మైసమ్మ, బూర్జు మైసమ్మ ఆలయాలతో పాటు 11వ వార్డులోని కట్ట మైసమ్మ ఆలయం వద్ద జరుగుతున్న ఏర్పాట్లు, అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ సాత ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని మౌలిక వసతులు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు మున్సిపాలిటీ తరఫున అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యోగేష్, కౌన్సిలర్లు అశోక్, సమ్మి, అలాగే మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆగస్టు 3లోపు ఎస్ ఐ ఆర్ ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలి



**-మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పట్టణ పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=) ప్రక్రియను ఆగస్టు 3వ తేదీలోపు 100 శాతం పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమూద్ షేక్ బీఎల్‌వోలను ఆదేశించారు. ఈ మేరకు పట్టణంలోని బీఎల్‌వోలు, బీఎల్‌ఏలతో ఆయన సమావేశం నిర్వహించి ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం కొనసాగుతున్న ూ×= ప్రక్రియలో ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, డబుల్ ఓట్ల తొలగింపు, మరణించిన వ్యక్తుల ఓట్ల తొలగింపు వంటి పనులు ఇప్పటివరకు 95 శాతం పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన 5 శాతం పనులను పూర్తి చేసేందుకు కేవలం మూడు రోజుల గడువు మాత్రమే ఉందని, ప్రతి బీఎల్‌వో తమ పరిధిలోని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఇంకా తమ ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని సంబంధిత బీఎల్‌వోలకు అందజేయని పట్టణ ప్రజలు వెంటనే ఫారాలను సమర్పించాలని ఆయన కోరారు. వివరాలు అందజేయని పక్షంలో ఓటు జాబితాలో వారి పేరు తొలగిపోయే అవకాశం ఉందని హెచ్చరించారు. అందువల్ల ప్రతి అర్హులైన ఓటరు తమ వివరాలను ధృవీకరించి, ఎన్యూమరేషన్ ఫారాన్ని వెంటనే సమర్పించి ఓటును డిజిటలైజ్ చేయించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షానవాజ్ ఖాన్, బీఎల్‌వోలు, బీఎల్‌ఏలు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# సంప్రదాయ పద్ధతిలో అమ్మవారికి నైవేద్యం సమర్పించుకుందాం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** అమ్మవార్లకు సమర్పించే బోనాలు, నైవేద్యాలు పూర్తి పవిత్రంగా, శాస్త్రోక్తంగా ఉండాలి. తెలంగాణ వ్యాప్తంగా ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఆషాడ బోనాల పండుగ మన పూర్వీకుల నుంచి వస్తున్న పవిత్రమైన సంప్రదాయం. బోనం తయారీ నుంచి అమ్మవారికి సమర్పించే వరకు ప్రతీ ఘట్టంలోనూ అత్యంత శుచి, శుభ్రత, నియమాలు పాటించడం మన ఆచారం. ఈ పవిత్ర పుణ్యకాలంలో అమ్మవార్లకు సమర్పించే ఏ రకమైన మొక్కులైనా, నైవేద్యాలైనా మన హైందవ శాస్త్రాలు, సాంప్రదాయ పద్ధతుల ప్రకారమే జరగాలి. ఇతర పద్ధతుల్లో (హలాల్ వంటి విధానాలలో) చేసిన పదార్థాలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించడం సనాతన హిందూ సంప్రదాయాలకు విరుద్ధం కనుక జట్కా పద్ధతిలో అమ్మవారికి నైవేద్యంగా సమర్పించుకుందాం. భక్తులందరూ ఈ విషయాన్ని గుర్తించి, మన సంస్కృతీ సంప్రదాయాల గౌరవాన్ని కాపాడుతూ, పూజలు మరియు నైవేద్యాలను పూర్తి నిష్ఠతో, పవిత్రంగా ఆచరించాలని రాష్ట్రీయ హిందూ ధర్మ రక్షణ సంస్థ తెలంగాణ స్టేట్ అధ్యక్షులు ఆంజనేయులు తెలిపారు.

## విద్యార్థిని అదృశ్యం



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధి బడంగ్పేట్ లో నివాసం ఉండే విద్యార్థిని అదృశ్యమైంది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శోభన్ తెలిపిన వివరాల ప్రకారం బడంగ్పేట్ లోని బాలాజీ నగర్ లో నివాసం ఉండే ఎర్రమళ్ళ భీమరాజు కూతురు శాలిని వయసు 17, గత నెల ఇంట్లో నుండి వెళ్లి తిరిగి ఇంటికి చేరుకోలేదని, కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకొని చేసుకుని దర్యాప్తు చేపతున్నట్లు తెలుపుతూ అమ్మాయి ఆచూకీ తెలిపిన వారు మీర్పేట్ పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని తెలిపారు.

## మన ఊరు బడిని మనమే కాపాడుకుందాం

### తెలంగాణ క్రాంతి దళ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు 01/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో శనివారం రోజు ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్ ఆత్మకూరు(ఎం)తెలంగాణ క్రాంతి దళ్ మండల కమిటీ కొంపల్లి వెంకటేష్ మండల కో ఆర్డినేటర్ అధ్యక్షతన తెలంగాణ క్రాంతి దళ్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగం రెడ్డి పృథ్వీరాజ్ మన ఊరు ప్రభుత్వ పాఠశాల మన పిల్లల భవిష్యత్తుకు పునాది పేద మధ్య తరగతి కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే మన బడులను కాపాడుకుందాం ఇది మన అందరి బాధ్యత.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 23 వేల బడులను మూసివేసే దిశగా ప్రయత్నం చేస్తుంది.తక్షణమే మూసివేత దిశను వెనుకకు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.మనబడి అభివృద్ధి కోసం పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి ఖాళీగా ఉన్న ఎంఈఓ డిఈఓ పోస్ట్ లను వెంటనే భర్తీ చేయాలి.ప్రతి సబ్జెక్టుకు ఒక్క ఉపాధ్యాయులను నియమించాలి. ప్రతి ప్రభుత్వ బడులలో ఆయాలను స్కవెంజర్లను నియమించాలి. విద్యార్థుల సంఖ్యకు సరిపడే బెంచీలను డిస్కులు ఏర్పాటు చేయాలి.తగినంత సంఖ్యలో గదులను నిర్మించాలి.శుభ్రమైన త్రాగు నీరును ఏర్పాటు చేయాలి.బాలురు బాలికలకు వేరు వేరు మరుగుదొడ్లను నిర్మించాలి. డిజిటల్ బోధనకు టీవీలను కంప్యూటర్లను ఏర్పాటు చేయాలి. ఇంటర్నెట్ స్మార్ట్ క్లాస్లను సదుపాయాలను కల్పించాలి.పాఠశాల భవన్ భద్రంగా ఉండాలి.ప్రహరీ గోడ గేటు ఉండాలి.అగ్ని భద్రత ఏర్పాటు చేయాలి.పిల్లల ఆటలు వ్యాయామానికి స్థలం ఉండాలి. ప్రత్యేకమైన వంటగది భోజనం చేసే ప్రదేశం శుభ్రంగా ఉండాలి.పాఠశాల ప్రాంగణంలో మొక్కలు పచ్చదనం ఉండాలి.ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులను పైన పేర్కొన్న వన్నీ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని, తెలంగాణ క్రాంతి దళ్ డిమాండ్ చేస్తున్నది.మన ఊరు బడి మన అందరి బాధ్యత.చదువు వెలుగు పంచే ప్రభుత్వ బడులను కాపాడుకుందాం. గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల కోసం అడుగు వేద్దాం రేపటి భవిష్యత్తు తరాల కోసం నిలబడదాం.మన బడి మన గర్వం మన పిల్లల భవిష్యత్ బడి ఉంటేనే ఊరుకి వెలుగు ఉంటుంది. మన ఊరు బడిని భవిష్యత్తును మనమే నిర్మించుకుందాం.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్,స్థానిక ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, లింగరాజుపల్లి ఉపసంర్పంచు ఇంజమూరి బిక్షపతి, శ్రీకృష్ణ యాధవ సంఘం జిల్లా సభ్యులు కావాటి స్వామి, దుర్గం రాచమల్లు, బాకిశ్రీధరు, మండల సభ్యులు తెలంగాణ ఉద్యమకారులు , ఇంజమూరి రామన్న , జక్కల మచ్చగిరి, దుర్గం శంకర్, దుర్గం శివ, తదితరులు పాల్గొన్నారు.



## చిన్నకంజర్ల జీపీఓపై అవినీతి ఆరోపణలు..

### విధుల నుంచి తొలగించాలని సిపిఎం డిమాండ్



**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఆగస్టు 01:** చిన్నకంజర్ల గ్రామ జీపీఓ బండారి రాజు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపిస్తూ ఆయనను తక్షణమే విధుల నుంచి తొలగించాలని సిపిఎం పటాన్‌చెరు డివిజన్ కార్యదర్శి బి. నాగేశ్వరరావు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పటాన్‌చెరు ఏరియ కమిటీ ఆధ్వర్యంలో పటాన్‌చెరు తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. పటాన్‌చెరు మండలం చిన్నకంజర్ల గ్రామంలోని సర్వే నంబర్ 113లో తెలంగాణ ప్రభుత్వం పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు రైతుల నుంచి 185 ఎకరాల భూమిని సేకరిస్తోందని తెలిపారు. గ్రామసభలో ఎకరాకు రూ.28 లక్షల నష్టపరిహారం ఇస్తామని ప్రకటించగా, ఇప్పటికే రెండు దఫాలుగా 75 ఎకరాలు, మరో 50 ఎకరాలకు రైతులకు పరిహారం చెల్లించారని చెప్పారు. అయితే జీపీఓ బండారి రాజు గ్రామ ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులతో కలిసి రైతుల నుంచి లక్షల రూపాయలు అక్రమంగా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. భూ రికార్డులను తారుమారు చేయడంతో పాటు విధి నిర్వహణను గ్రామంలో కాకుండా ఇతర ప్రాంతాల కార్యాలయాల నుంచి నిర్వహిస్తున్నారని, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండడం లేదని విమర్శించారు. పట్టా సర్టిఫికెట్లు, ఎంజాయ్‌మెంట్ హక్కులు, పట్టాదారు పాస్‌పుస్తకాలు ఉన్న రైతులకు కూడా పూర్తి స్థాయి నష్టపరిహారం అందకుండా అడ్డుకుంటున్నారని, పలువురు రైతుల నుంచి నేరుగా డబ్బులు డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. భయాందోళనలకు గురైన రైతులు మధ్యవర్తుల ద్వారా లక్షల రూపాయలు చెల్లిస్తున్న పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు. జీపీఓ బండారి రాజుపై సమగ్ర విచారణ జరిపించి వెంటనే విధుల నుంచి తొలగించాలని సిపిఎం డిమాండ్ చేసింది. ఈ అంశాన్ని సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోచయ్య, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## అందెల శ్రీరాములు పోరాట ఫలితంగానే రేడియల్ రోడ్ అభివృద్ధి పనులు

### దెబ్బతిన్న రోడ్డుకు మరమ్మతులు చేపట్టండి : రామిడి వీరకర్ణ రెడ్డి



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు పోరాట ఫలితంగానే మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ సర్కిల్‌లోని రేడియల్ రోడ్ నెం.26, 150 అడుగుల రహదారి విస్తరణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని హెచ్ఆర్డీసీఎల్ అధికారులు వెల్లడించడం జరిగిందని బీజేపీ డివిజన్ అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి తెలిపారు. ఈ రహదారి అసంపూర్ణంగా ఉండటంతో స్థానిక ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ సమస్య పరిష్కారం కోసం మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు నాయకత్వంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల తరఫున పలు దఫాలుగా ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహించడంతో పాటు హెచ్ఎండీఏ, ఆర్అండ్ బీ తదితర శాఖల ఉన్నతాధికారులకు, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డికి వినతిపత్రాల ద్వారా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో బీజేపీ డివిజన్ అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి హెచ్ఆర్డీసీఎల్ చీఫ్ ఇంజనీర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ సయ్యద్ అహ్మద్ ని కలిసి రేడియల్ రోడ్ నెం. 26 విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని వినతిపత్రంపై స్పందించిన హెచ్ఆర్డిసిఎల్ అధికారులు మాట్లాడుతూ, రహదారి విస్తరణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, 150 అడుగుల రహదారికి అవసరమైన భూసేకరణ (ల్యాండ్ అక్విజిషన్) ప్రక్రియ కూడా ప్రారంభం కానుందని తెలిపారు. ఈ సందర్భంగా రామిడి వీరకర్ణ రెడ్డి మాట్లాడుతూ, గత ఎన్నో సంవత్సరాలుగా రేడియల్ రోడ్ నెం.26 సమస్య పరిష్కారం కోసం భారతీయ జనతా పార్టీ నిరంతర పోరాటం చేసింది. ప్రజల పక్షాన చేసిన ఆ ఉద్యమాలు, వినతులు, ఒత్తిడి ఫలితంగానే నేడు రహదారి విస్తరణ పనులకు మార్గం సుగమమైంది. ఈ అభివృద్ధి పనులు త్వరగా పూర్తై ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందాలని కోరుకుంటున్నామని, అలాగే బడంగ్పేట్ నుండి నాద రోలు వెళ్లే ప్రధాన రహదారిపై గుంతలు పగుళ్ళతో రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని ప్రస్తుత వర్షాకాలంలో నేపథ్యంలో రోడ్డు మరింత ప్రమాదకరంగా తయారైందని ఈ దారి గుండా రోజు వేల మంది ప్రయాణిస్తుంటారని ప్రయాణికులకు పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని వినతిపత్రం కూడా అందించారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ ప్రధాన కార్యదర్శి కొంతం మురళీధర్ రెడ్డి, నాయకులు చాపల ఆంజనేయులు, దోర్నపల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు

## లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్లో స్నేహితుల దినోత్సవం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో ప్రి ప్రైమరీ విద్యార్థులు స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు అందరూ తమ తోటి విద్యార్థులకు ఫ్రెండ్ షిప్ బాండు కట్టి తమ స్నేహ బంధాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ ఛైర్మన్ సిద్దాల బీరప్ప మాట్లాడుతూ ప్రపంచంలో అన్నిటి కంటే విలువైనది స్నేహం అనీ, ఒక మంచి స్నేహితుడు ఉంటే మనిషి ఆరోగ్యంగా ఉంటారని, స్నేహితుడి అండతో రాజ్యాలు ఏలిన రాజులు కూడా ఉన్నారని తెలిపారు. లార్డ్స్ వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ స్నేహితులు అంటే అవసరం ఉన్నప్పుడు అడగక ముందే తెలుసుకొని సాయం చేసేవారని, స్నేహబంధం అనేది మనసుతో ముడిపడి ఉన్న బంధమని అన్నారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని, విద్యార్థులకు, వారి తల్లి దండ్రులకు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.



# ప్రతి ఆటో ఒక సందేశం... హిందూత్వ చైతన్యమే లక్ష్యం – శ్రీరాములు అందెల




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ సర్కిల్ లో గల మీర్ పేట్ డివిజన్ బిజెపి క్వార్టర్స్ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామి వారికి రంగారెడ్డి జిల్లా బిజెపి సీనియర్ నాయకులు గాజుల మధు, యువజన నాయకులు రాఘవేందర్ గౌడ్, మన్యం రవీందర్ రెడ్డి మరియు క్లస్టర్ వన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారిఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ మరియు తెలంగాణ రాష్ట్ర కో-ఆపరేటివ్ సెల్ కన్వీనర్ కోలన్ శంకర్ రెడ్డి మరియు రంగారెడ్డి జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా గాజుల మధు రూపొందించిన ఈ భూమిపై పుట్టిన ప్రతి ఒక్కరు హిందువులే...మతం మారడం అనేది తండ్రిని మార్చుకోవడంతో సమానం అనే వ్యాఖ్యలతో కూడిన పోస్టర్లను శ్రీరాములు ఆవిష్కరించారు. అనంతరం ఆటో యూనియన్ అధ్యక్షులు శ్రీకాంత్ నేతృత్వంలో సుమారు 100కు పైగా ఆటోలకు పోస్టర్లను అతికించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ, భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మం పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమాజంలో జాతీయ భావన, సాంస్కృతిక విలువలు, హిందూత్వ చైతన్యం మరింత విస్తరించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. ప్రతి ఆటో ఒక సందేశం... హిందూత్వ చైతన్యమే లక్ష్యం అనే సందేశాన్ని ప్రతి వీధికి తీసుకెళ్లే లక్ష్యంతో ఆటోలకు ఈ పోస్టర్లను అతికిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు ధ్యాసనీ తిరుపతిరెడ్డి ఇందిరావత్ రవి నాయక్ సిద్దాల శ్రీనివాస్ వెంకటేశ్వర్ రెడ్డి బిజెపి మాజీ ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మాజీ అధ్యక్షులు పెండ్యాల నరసింహ, బీజేవైఎం రాష్ట్ర నాయకులు రాఘవేందర్ ముదిరాజ్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి ముదిరాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ముత్తంగి కరుణానిధి, బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ పదాధికారులు బీజేవైఎం నాయకులు, ఆటో యూనియన్ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతలు తవ్వి భూగర్భ జలాలను పరిరక్షిద్దాం

**మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ రెడ్డి**



**క్రైమ్ మిర్రర్,ఎల్‌బీ నగర్, ఆగస్టు 1:** భూగర్భ జలాల సంరక్షణకు ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని ఎల్‌బీ నగర్ నియోజకవర్గ మన్సూరాబాద్ మాజీ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ రెడ్డి అన్నారు. శనివారం మార్నింగ్ వాక్‌లో భాగంగా ఎల్‌బీ నగర్ నియోజకవర్గంలోని లెక్చరర్స్ కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ హిల్స్ కాలనీలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా తమ ఇళ్ల ముందు ఇంకుడు గుంతలు నిర్మించుకున్న ఇంటి యజమానులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసిన ఇళ్లలో నీటి సమస్య గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం తమ ఇంటి ముందు ఇంకుడు గుంత ఏర్పాటు చేసి, వర్షపు నీటిని వాటిలోకి మళ్లించడం ద్వారా భూగర్భ జలాలను పరిరక్షించవచ్చని సూచించారు. వర్షపు నీటి సంరక్షణతో పాటు భవిష్యత్ తరాలకు నీటి వనరులను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆయన అన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం వల్ల భూగర్భ జలాల మట్టం పెరగడంతో పాటు నీటి కొరతను అధిగమించేందుకు ఇది సమర్థవంతమైన మార్గమని ఆయన వివరించారు.

# ఎక్స్ గ్రేషియా నిధులు విడుదల చేయాలి



**సంస్థాన్ నారాయణపురం, ఆగష్టు 01(క్రైమ్ మిర్రర్):** ప్రమాదాల్లో మరణించిన గీత కార్మికులకు రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేషియా వెంటనే విడుదల చేయాలని గీత పని వారల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొమ్మగాని ప్రభాకర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా కల్లుగీత వృత్తిపై ఆధారపడి లక్షకు పైగా కుటుంబాలు జీవనం సాధిస్తున్నా యని తెలిపారు. ప్రమాదకరమైన ఈ వృత్తి పని చేస్తూ మరణించిన కార్మికులకు ఎక్స్ గ్రేషియాను 10 లక్షల పెంచాలని కోరారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు 50 సంవత్సరాలు నిండిన ప్రతి కార్మికునికి వృత్తి పెన్షన్ నెలకు రూ. 5000 మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి సొసైటీకి 560 జీవో ప్రకారం 10 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించాలని, అందులో తాటి ఈత వనాలను ప్రభుత్వ నిధులతో పెంచాలని కోరారు. తాటి ఈత వనాలు అధికంగా ఉన్న ప్రాంతాలలో వీటి ఆధారిత పరిశ్రమలను ప్రభుత్వం నెలకొల్పి ఉపాధి కల్పించాలన్నారు. గీత కార్మికులు మరణిస్తే వారి భార్యలకు వితంతు పెన్షన్ వెంటనే మంజూరు చేసి వారి కుటుంబాలకు చేయూతనివ్వాలి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పనున్న స్కిల్ యూనివర్సిటీలో గీత వృత్తి పనివారల నైపుణ్యాన్ని పెంచే కోర్సులను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సమావేశానికి గీతా పనివారాల సంఘం మండల కమిటీ అధ్యక్షుడు పందుల యాదగిరి గౌడ్ అధ్యక్షత వహించారు. సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బొమ్మగాని నాగభూషణం, జిల్లా నాయకులు మోగదాల సత్తయ్య, వీరమల్ల యాదయ్య, నీళ్ల గాలయ్య, మాధగోని బాలరాజు, పల్లె రాములు, పెద్దగోని విష్ణు, బొమ్మగాని చంద్రయ్య, బత్తిని మల్లేష్, నాతి సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమాల నిర్వహణలో సేవాభావం సమాజానికి ఆదర్శం

**డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఏ.శ్రీదేవి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** సమాజంలో వృద్ధులను గౌరవించడం, వారికి ప్రేమతో సేవలు అందించడం ప్రతి ఒక్కరి నైతిక బాధ్యత అని నాగర్‌కర్నూల్ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ (డీఎల్ఎస్ఏ) కార్యదర్శి ఏ.శ్రీదేవి అన్నారు. వృద్ధాశ్రమ నిర్వహణలో సేవాభావంతో పనిచేస్తు సమాజానికి నిజమైన ఆదర్శంగా నిలవడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలో డీ.డబ్ల్యూ. ఓ మరియు ప్రజల భాగస్వామ్య సంస్థ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమాన్ని డీఎల్ఎఫ్ కార్యదర్శి ఏ.శ్రీదేవి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితులు, రోజువారీ అవసరాలు, జీవన పరిస్థితులను వివరంగా అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా న్యాయసేవల సంస్థ ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అనంతరం వృద్ధాశ్రమ నిర్వాహకులు పి. వెంకటయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో డి ఎల్ ఎస్ ఏ శ్రీదేవి మాట్లాడుతూ.. వృద్ధులకు సురక్షితమైన, శాంతియుతమైన వాతావరణం కల్పించడం అత్యంత గొప్ప సేవ అని అన్నారు. నాణ్యమైన ఆహారం, సమయానుకూల వైద్య సేవలు, పరిశుభ్రమైన నివాస వసతులు అందించడం ద్వారా వృద్ధుల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. వృద్ధులను కుటుంబ సభ్యుల్లా చూసుకోవడం సంస్కృతిలో ఉన్న అత్యున్నత విలువ అని ఆమె గుర్తుచేశారు. తల్లిదండ్రులు, వృద్ధుల పట్ల ప్రేమ, గౌరవం చూపడం ప్రతి కుటుంబ బాధ్యత అని శ్రీదేవి పేర్కొన్నారు. వృద్ధుల హక్కుల పరిరక్షణకు లీగల్ సర్వీసెస్ అథారిటీ నిరంతరం కృషి చేస్తుందని, అవసరమైన ప్రతి వృద్ధునికి ఉచిత న్యాయ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉందని ఆమె తెలిపారు..ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమ నిర్వాహకులు వెంకటయ్య, వృద్ధాశ్రమ కోఆర్డినేటర్ పి. పద్మ, సిబ్బంది, వృద్ధాశ్రమంలో నివసిస్తున్న వృద్ధులు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావం తట్టుకునే పంటలపై అవగాహన

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు01/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామం శనివారం రోజు గ్రామ పంచాయతీ ఆవరణ వద్ద ఎల్ నినో ప్రభావం వలన నీటి ఎద్దడిని తట్టుకుని పెరిగే ప్రత్యామ్నాయ పంటల పైన మరియు మెట్ట ఆరుతడి పంటలు కంది పెసర ఆముదం జొన్నలు సజ్జలు కూరగాయలు ఆయిల్ ఫామ్ పంటలను వేసుకోవాల్సిందిగా రైతులకు అవగాహన ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మహేష్, ఏఈఓ రాజశేఖర్ , రైతులు పాల్గొనడం జరిగింది. అనంతరం ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సబ్సిడీ విత్తనాలైన కందులు రైతులకు ఇవ్వడం జరిగింది.






## ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు

**ఆత్మకూరు(ఎం),ఆగస్టు 01/క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి పాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్ మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే తల్లిపాలు అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. అలాగే, పుట్టిన తర్వాత తొలి ఆరు నెలల వరకు తల్లిపాలే శిశువుకు సంపూర్ణ ఆహారమని, తల్లిపాలు బిడ్డకు ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, మేధాశక్తి పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని మాతృమూర్తులకు వివరించారు. అనంతరం ప్రభుత్వం అంగన్వాడీ చిన్నారులకు అందించిన దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, వార్డు సభ్యురాలు తవిటి శైలజ, అంగన్వాడీ టీచర్లు ఎద్దు ధనలక్ష్మి, మురారిశెట్టి వాణి, తవిటి జానకి, ఉగ్గే నాగమ్మ, ఆశా వర్కర్ సరిత, కానుగంటి భాగ్యలక్ష్మి, అంగన్వాడీ సిబ్బంది, చిన్నారులు, వారి తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లి పాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, ప్రతి తల్లి తన బిడ్డకు తొలి ఆరు నెలల పాటు తప్పనిసరిగా తల్లిపాలే అందించాలని, తద్వారా శిశువులు ఆరోగ్యంగా ఎదుగుతారని పిలుపునిచ్చారు.

## వైద్య ఖర్చులకు రూ.30 వేల ఆర్థిక సాయం అందించిన ఉప్పల వెంకటేష్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి మండలంలోని జీడిపల్లి గ్రామానికి చెందిన మహాముద బేగం కాలు శస్త్రచికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, వైద్య ఖర్చుల కోసం ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు ఉప్పల వెంకటేష్ రూ. 30 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, అవసరమైన సమయంలో సేవ చేయడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని ఉప్పల వెంకటేష్ పేర్కొన్నారు. ఆయన అందించిన ఆర్థిక సహాయానికి మహాముద్ బేగం కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపాల్ నాయక్, మాజీ సర్పంచ్ కల్పన కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ ఖాజా, మల్లేష్, ఖాజా, శంకర్, నవీన్, శివ తదితరులు పాల్గొన్నారు.



# అంత్యోదయ అన్న యోజన లబ్ధిదారులను రోడ్డున పడేసే ఆహార భద్రత చట్ట సవరణలను అడ్డుకుందాం

- తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ కృష్ణమూర్తి స్ఫూర్తితో భూమి, ఉపాధి పోరాటాలను కొనసాగిద్దాం
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు



**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు01(క్రైమ్ మిర్రర్):** భూమి కోసం , భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, ఎర్రజెండా రాజ్యం కోసం జీవితాంతం పోరాడిన సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ కృష్ణమూర్తి ఆశయ సాధన కోసం, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న జాతీయ ఆహార భద్రత చట్ట సవరణలకు వ్యతిరేకంగా పోరాటాలకు ప్రజలు సిద్ధం కావాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్, భువనగిరిలో కామ్రేడ్ కాచం కృష్ణమూర్తి 20వ వర్ధంతి సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళు లు అర్పించిన అనంతరం జిల్లా ఉపాధ్యక్షులు పల్లెర్ల అంజయ్య అధ్యక్షతన " ఆహార భద్రత చట్టము – కేంద్ర ప్రభుత్వ వైఖరి " పై జరిగిన "చర్చా వేదిక " లో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ చట్ట సవరణల వల్ల సమాజంలో అత్యంత వెనుకబడిన అంత్యోదయ కార్డుదారులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ నూతన సవరణల వల్ల అంత్యోదయ కార్డుదారులకు ఉచిత రేషన్ కోటా తగ్గింపు తోపాటు అత్యంత పేద కుటుంబాలకు నెలకు ఇచ్చే 35 కేజీల ఉచిత ఆహార ధాన్యాల కోటాను భారీగా తగ్గించే కుట్ర జరుగుతోందని విమర్శించారు. కొత్త నిబంధనల పేరుతో అర్హులైన నిరుపేదలు, వృద్ధులు, వితంతువుల అంత్యోదయ కార్డులను రద్దు చేసే అవకాశం కూడా ఉన్నదని తెలిపారు. రోజువారీ కూలీ చేసుకునే నిరుపేద కుటుంబాలకు ఈ సబ్సిడీ ఆహారం అందకపోతే దేశంలో మళ్లీ ఆకలి చావులు వచ్చే ప్రమాదం ఉందని ఆవేదన వెలిబుచ్చారు. మార్కెట్‌లో అధిక ధరలకు ధాన్యాలు కొనలేక పేద కుటుంబాల జీవనం పూర్తిగా అస్తవ్యస్తమవుతుందని అన్నారు. పేదల రేషన్ హక్కులకు భంగం కలిగించే ఏ ఒక్క సవరణను కూడా ప్రభుత్వం చేపట్టొద్దని నర్సింహ డిమాండ్ చేశారు. ఆనాడు దొరలకు, జాగిర్దారులకు వ్యతిరేకంగా దున్నేవాడికి భూమి కావాలని, ఉండడానికి ఇల్లు, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలు కావాలని నినాదంతో పోరాడి హక్కులు సాధించిన వీర యోధుడు కృష్ణమూర్తి స్ఫూర్తితో మోడీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల మీద అన్ని వర్గాల ప్రజలు తిరగబడద పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య, తిరందాసు గోపి విజ్ఞాన ట్రస్టు అధ్యక్షులు గద్దె నర్సింహ, ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కొలుపుల వివేకానంద, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ పాల్గొని మాట్లాడగా ప్రజా సంఘాల నాయకులు గడ్డం వెంకటేష్, లావుడియా రాజు, అన్నంపట్ల కృష్ణ, బుర్రు అనిల్, వడ్డబోయిన వెంకటేష్, గాడి శ్రీనివాస్, గంధమల్ల మాతయ్య, బర్ల వెంకటేష్, కొత్తపల్లి లలిత, వి. రాంబాబు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన కుటుంబానికి ఆర్థిక సహాయం

**యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగష్టు 01(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఆరూరు గ్రామానికి చెందిన. మర్రినరసింహ అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని తుమ్మల నరసయ్య సేవా సమితి పరామర్శించడం జరిగింది వారి కుటుంబానికి కీర్తిశేషులు.తుమ్మల నరసయ్యసేవా సమితి. మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్.ఆధ్వర్యంలో 5,000/ వేల రూపాయలు ఆర్థిక సాయం మరియు ఆరూరు యాదవ సంఘం అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య యాదవ్. వారి కుటుంబానికి10,000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది . కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి. వలిగొండ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి. వార్డు మెంబర్ ఆవుల బిక్షపతి.మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఆవుల అంజయ్య. మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యనారాయణ. రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి సంతోష్ కుమార్. ఆవుల స్వామి. బత్తిని వెంకటేశం.సుంకి ఆనంద్. పాండాల యాదయ్య.వల్లపు నరసింహ. సంఘీ శంకరయ్య. తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు. మండల పరిధిలో ఆరూరు గ్రామానికి చెందిన. మర్రినరసింహ అనారోగ్యంతో మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని తుమ్మల నరసయ్య సేవా సమితి పరామర్శించడం జరిగింది వారి కుటుంబానికి కీర్తిశేషులు.తుమ్మల నరసయ్యసేవా సమితి. మత్స్యగిరి గుట్ట చైర్మన్ తుమ్మల శ్రీనివాస్.ఆధ్వర్యంలో 5,000/ వేల రూపాయలు ఆర్థిక సాయం మరియు ఆరూరు యాదవ సంఘం అధ్యక్షులు కసిర బోయిన లింగయ్య యాదవ్. వారి కుటుంబానికి10,000 వేల రూపాయలు వారి కుటుంబానికి అందజేయడం జరిగింది . కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి. వలిగొండ ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి. వార్డు మెంబర్ ఆవుల బిక్షపతి.మాజీ విద్యా కమిటీ చైర్మన్ ఆవుల అంజయ్య. మండల కాంగ్రెస్ నాయకులు ఆవుల సత్యనారాయణ. రజక సంఘం అధ్యక్షులు ఎలిమినేటి సంతోష్ కుమార్. ఆవుల స్వామి. బత్తిని వెంకటేశం.సుంకి ఆనంద్. పాండాల యాదయ్య.వల్లపు నరసింహ. సంఘీ శంకరయ్య. తదితరులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.



# యూరియా అందుబాటులో ఉంది.

**జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్**



**చిట్యాల , క్రైమ్ మిర్రర్ :** చిట్యాల మండలం జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ఆకస్మికంగా పిఏసిఎస్ వెలిమినేడు తనిఖీ చేయడం జరిగింది గోదాం లో ఉన్న ఎరువుల నిల్వలను మరియు రికార్డులను పరిశీలించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ చిట్యాల లో మూడు పి ఏ సి ఎస్ లు ఉన్నాయని, ఇవి రైతులకు ఎరువుల పంపిణీ లో కీలకపాత్ర వహిస్తున్నాయని తెలియజేయడం జరిగింది.. కావున ఈ పిఏసిఎస్ లు రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిరంతరాయంగా ఎరువుల పంపిణీ కొనసాగించాలని కోరడం జరిగింది నల్గొండ జిల్లాలో ఎరువులకు ముఖ్యంగా యూరియా కు ఎలాంటి కొరత లేదు అని చిట్యాల మండలానికి కావాల్సిన అంత యూరియా పంపించడం జరుగుతుందని ప్రకటించడం జరిగింది... ఈరోజు పిఏసిఎస్ చిట్యాలలో 50 టన్నులు, పిఏసిఎస్ వెలిమినేడు లో 20 టన్నులు, యమునా ఆగ్రో ఏజెన్సీలో 20 టన్నులు రైతులకు యూరియా అందుబాటులో ఉంటుందని చెప్పడం జరిగింది.. ఈ రకంగా ప్రతిరోజు చిట్యాలలో యూరియా అందుబాటులో ఉంచుతామని హామీ ఇవ్వడం జరిగింది అలాగే జిల్లా వ్యవసాయ అధికారి పెద్దకాపర్తి లోని నీలకంఠం కృష్ణయ్య జనపనార సాగు చేస్తున్న నాలుగు ఎకరాల ఫీల్డ్ ను సందర్శించినారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు కేవలం వరి మరియు ప్రతి పంటలే కాకుండా జనపనార వంటి వాణిజ్య పంటల వైపు మరలాలని కోరడం జరిగింది... ఈ వాణిజ్య పంట పంటలు రైతుకి ఆదాయాన్ని కలిగించడమే కాకుండా నేల సారాన్ని పెంచి పంట వైవిధ్యాలను పెంచడంలో తోడ్పడుతుందని తెలియజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి తో పాటు మండల వ్యవసాయ అధికారి పగిడిమర్రి గిరిబాబు, యం డి వో చిట్యాల ఏ కోటేష్, ఏ ఈ ఓ శిల్ప, పంచాయతీ సెక్రెటరీ కృష్ణయ్య మరియు గోలి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.


## ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయమే: దారమోని గణేష్

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా విద్యార్థుల విజయమని బీఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు దారమోని గణేష్ పేర్కొన్నారు. నీట్ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ పూర్తిగా విఫలమైందని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, యువత, విద్యావేత్తలు ఎంతగా డిమాండ్ చేసినప్పటికీ కేంద్ర ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని విమర్శించారు. దీంతో పరిస్థితి చేయి దాటిపోయిందన్నారు. వాంగ్ చుక్ దీక్ష, కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరించిన వైఖరి ఏమాత్రం సమంజసం కాదని ఆయన అన్నారు. విద్యార్థులపై అమానుషంగా వ్యవహరించడం దేశ ప్రజలందరినీ కలచివేసిందని, ఫలితంగా దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైందని పేర్కొన్నారు. ప్రజాగ్రహాన్ని గుర్తించిన ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి వచ్చిందని, ఇదే నిర్ణయం నెల రోజుల ముందే తీసుకుని ఉంటే ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిష్ఠ మరింత పెరిగేదని వ్యాఖ్యానించారు. రైతు చట్టాల విషయంలో రైతుల ఆందోళనల తర్వాత నిర్ణయం తీసుకున్నట్లుగానే, విద్యార్థులు తీవ్రంగా నష్టపోయిన అనంతరం రాజీనామా చేయించడం "చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లే"



అయిందని విమర్శించారు. నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం ఇకనైనా మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కోరారు. పరీక్షలను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించే దిశగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఉద్యమాన్ని రాజకీయ పార్టీలు హైజాక్ చేయడం వల్ల అసలు సమస్య పక్కదారి పట్టే ప్రమాదం ఉందని, అధికారంలో ఉన్నవారు తామే సర్వాధికారులమనే ధోరణిని విడనాడాలని సూచించారు. హామీల అమలుతో పాటు పలు అంశాల్లో వైఫల్యం చెందుతున్న రాష్ట్ర ప్రభుత్వం కూడా తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని దారమోని గణేష్ తెలిపారు.

## గొల్లపల్లిలో గాయత్రి బ్యాంకు ఆధ్వర్యంలో రూ. 2 లక్షల ప్రమాద భీమా చెక్కు అందజేత....!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గాయత్రి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ గొల్లపల్లి శాఖ ఖాతాదారులైన రెడపాక లచ్చవ్వ ప్రమాదవశాత్తు మరణించగా, ఆమె కుమారుడు రెడపాక రాజేందర్‌కు గాయత్రి నిర్భయ సేవింగ్ ఖాతా భీమా సౌకర్యం ద్వారా రూ. 2 లక్షల ప్రమాద భీమా చెక్కును తహసీల్దార్ ఎమ్.ఏ.మాజీద్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ నైరెళ్ళ మునీందర్, జూనియర్ ఆఫీసర్లు బిల్లకురి విజయ్ కుమార్, ముండ్ల చంద్రశేఖర్, క్లర్క్ చెనివేని మహేష్ పాల్గొన్నారు. బ్యాంకు అందిస్తున్న ముఖ్యమైన సేవలు: వ్యవసాయ రుణాలు: రైతులకు 10.50% జూవతీ ఖఅఅబఎ చొప్పున వ్యవసాయ రుణాలు. బంగారు రుణాలు: తక్కువ వడ్డీకే బంగారం ఆభరణాలపై గ్రాముకు అత్యధికంగా రూ. 8,600/- చొప్పున రుణాలు. ఏటీఎం సేవలు: వినియోగదారుల కోసం 24 గంటలు ఏటీఎంలో నగదు అందుబాటులో ఉంచడం. ఇతర సేవలు: గ్రామాలలో బ్యాంకింగ్ కరెస్పాండెంట్ల నియామకం, సేవింగ్ ఖాతాలకు ఫోటోలు, జిరాక్సులు ఉచితం, మరియు కిసాన్ వికాస్ పత్రాలు, పోస్ట్ ఆఫీస్ డిపాజిట్లపై 10%వ్రాూ రేటుతో రుణ సౌకర్యం.

## భూ కబ్జాలపై కఠినంగా వ్యవహరించాలి: జేసీ శ్రీనివాస్



**మునుగోడు క్రైమ్ మిర్రర్:** గ్రామాల్లో ప్రభుత్వ భూముల ఆక్రమణలపై కఠినంగా వ్యవహరించాలని జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ ఆదేశించారు.మునుగోడు మండలములోని సింగారం గ్రామాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ సందర్శించి భూముల సర్వేను పరిశీలించారు.సర్వేకు సహకరిస్తూ సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు.గ్రామస్తులు గ్రామంలో ఉన్న ప్రభుత్వ సర్వే నంబరు లో భూములలో ఉన్న సమస్యలను జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు..ప్రభుత్వ భూముల కబ్జాలపై కటినంగా వ్యవహరించాలని,వెంటనే చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ ను ఆదేశించారు.జిల్లా ఏడి ,ఆర్డీఓ శ్రీదేవి, తహశీల్దార్ నరేష్, ఆర్ఐ వంశి ప్రసాద్, జిపిఒ లింగయ్య, మండల సర్వేయర్ అరుణజ్యోతి, సర్పంచ్, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మూడు రోజుల పసికందును విక్రయానికి ప్రయత్నిస్తున్న మహిళల అరెస్టు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :**మూడు రోజుల ఆడ శిశువును అమ్మడానికి ప్రయత్నిస్తున్న ఇద్దరు మహిళలను అరెస్టు చేసి శిశువును శిశు విహార్ సెంటర్ కి అప్పజెప్పిన బాలాపూర్ పోలీసులు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం జులై 31న సాయంత్రం షాహినగర్ జేజిఆర్ గార్డెన్ వద్ద మూడు రోజుల ఆడ శిశువును అమ్మడానికి ప్రయత్నిస్తున్నారన్న నమ్మదగిన సమాచారంతో పోలీసులు వెంటనే అక్కడికి చేరుకొని శిశువును అమ్మడానికి ప్రయత్నిస్తున్న బార్కస్ సలాల కాలనీకి చెందిన వహీదా ఖాతూన్, వయస్సు 46, ఓవైసీ కాలనీ రియాసత్ నగర్ కు చెందిన ఆఫ్రిన్ బేగం, వయస్సు 26 లను అరెస్ట్ చేసి శిశువును హైదరాబాదు మధుర నగర్ లోని శిశువిహారుకు అప్పజెప్పడం జరిగిందని, జులై 28న మలక్పేట్ ఎం ఎన్ ఏరియా హాస్పిటల్ లో అఫ్రిన్ బేగం కు ఆడ శిశువు జన్మించిన కొద్దిసేపటికే విక్రయ నిమిత్తం ఐదు వేలు తీసుకొని వహిదాఖతున్ కు శిశువును అప్ప చెప్పడం జరిగిందని, ఏ వన్ గా వహిదాఖతున్, ఎ టు గా అఫ్రిన్ బేగం పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపడుతున్నట్లు తెలిపారు.

## ప్రాథమిక పాఠశాలలో గోరింటాకు వేడుకలు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాలలో గోరింటాకు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రదానోపాధ్యాయుడు ఆర్ వెంకన్న మాట్లాడుతూ నేటి సమాజంలోని పిల్లలు, యువకులు మనకు ఆనాది వస్తున్న అనేక విషయాలను పాటించాలన్నారు .దాంట్లో భాగంగా పాఠశాల లో గోరింటాకు వేడుకలు నిర్వహించి దాని వెనుక ఉన్న వైజ్ఞానిక విశేషాలు తెలియజేస్తూ ఆషాఢ మాసం లో గోరింటాకును గౌరిదేవి అనుగ్రహం, సౌభాగ్యానికి ప్రతీకగా అదే విధంగా వర్షా కాలంలో వచ్చే ఇన్ఫెక్షన్లను, శరీరంలో వచ్చే వేడినీ తగ్గించడానికి గోరింటాకు సహజ సిద్ధమైన ఔషధంగా పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ పట్ల మౌనిక జనార్దన్, ఉపాధ్యాయులు యాదయ్య, శిరీష,భవాని, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.